క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే కాసు దీపావళి శుభాకాంక్షలు



గురజాల/పిడుగురాళ్ల: నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక దీపావళి పండుగ అని, చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని సూచించే పండుగను అందరూ సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.

వడ్డెర సంఘం యూత్ ప్రెసిడెంట్‌గా ఆవులయ్య



పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని వడ్డెర ఓబన్న విగ్రహం వద్ద వడ్డెర రాజుల సంఘం అధ్యక్షుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన వడ్డెర సంఘం యూత్ ప్రెసిడెంట్ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. వడ్డెర సంఘం యూత్ ప్రెసిడెంట్‌గా చల్లా ఆవులయ్యను ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్, వెన్నా శ్రీనివాసరెడ్డి, వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవళ్ల నాగరాజు, శివరాత్రి నారాయణ, బండారు అంజిబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, చల్ల అంకమ్మరావు, తన్నీరుబాలు, ఒర్సు మోహన్, కొమెర శ్రీనివాసరావు, తిరుపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం



మాచర్ల రూరల్: క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని మాచర్ల క్రీస్తు లూథరన్ దేవాలయం సంఘ కాపరి రెవరెండ్ విజయరాజు అన్నారు. పట్టణంలోని క్రీస్తు లూథరన్ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విశ్వాసులతో మాట్లాడుతూ ఏసుప్రభు ప్రేమ సందేశం గురించి వివరించారు. మాచర్ల లూథరన్ సంఘం అభివృద్ధి కార్యక్రమాలకు విశ్వాసకులు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాస్టర్ పీటర్, దేవాలయ సంఘ పెద్దలు, రేచల్, మనోరమ, మాణిక్యరావు, మార్టిన్, జీవన్, యిర్మియా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలి



మాచర్ల రూరల్: విజయవాడలో ఈనెల 24న ప్రెస్‌క్లబ్‌లో జరగనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పీడీఎం అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి పేర్కొన్నారు. మాచర్లలోని ఎంసీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సభ్యులు దావీదు, ఎంఎంసీపీఐ రాష్ట్ర నాయకులు అబ్రహాం లింకన్, బీసీ నాయకులు శివ తదితరులు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కరేడు ప్రాంతంలో ఇండో సోలార్ విద్యుత్ ప్లాంట్‌కి సంబంధించి వేలాది ఎకరాలు సారవంతమైన పచ్చని పంట పొలాలు బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాస కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణం పేరుతో పచ్చని భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ ఈనెల 24న విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ నిర్వహించనున్న రాష్ట్ర సదస్సులో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 'దివ్వెల', 'అన్నం'



సత్తెనపల్లి: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (డబ్ల్యూఏవీఎమ్) ఆంధ్రప్రదేశ్ శాఖ ఉపాధ్యక్షులుగా పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన ఇద్దరు ఆర్యవైశ్య నాయకులకు అవకాశం లభించింది. పట్టణానికి చెందిన న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, వ్యాపారి అన్నం మురళీ శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ నుంచి ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇప్పటి వరకు ఆర్యవైశ్య సంఘాల్లో చేసిన విశిష్ట సేవలను గుర్తించి వారికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అవకాశమిచ్చారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం వారిద్దరూ ప్రమాణస్వీకారం చేశారు. వారి నియామకంపై ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారులు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి

గురజాల: పేదలకు విద్య, వైద్యం అందించే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని కోటి సంతకాలతో నిలదీద్దామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెదకూరపాడు, వినుకొండ నియోజకవర్గాల పరిశీలకుడు యెనుముల మురళీధర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ)లు అన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాత్రి మండల పరిధిలోని మాదుగుల, పల్లెగుంత గ్రామాల్లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలని గత ప్రభుత్వంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి మంచి పేరు వస్తుందనే కారణంతోనే కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంను అమలు చేస్తుందన్నారు. పీపీపీ విధానాన్ని ఉపసంహరించే వరకు వైఎస్సార్ సీపీ ప్రజల తరుపున పోరాటం చేస్తునే ఉంటుందన్నారు. పార్టీ పల్నాడు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సిద్దాడపు గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు వి.అమరారెడ్డి, మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి, పోలు వీరారెడ్డి, వేముల చలమయ్య, బండ్ల వెంకయ్య, మాచర్ల బాబు, నాలి వెంకటేశ్వర్లు, బత్తుల ప్రసాద్ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు వైద్యం దూరం..

దాచేపల్లి: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయం దుర్మార్గమని ఎంపీపీ కందుల జాను అన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి పర్యవేక్షణలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆదివారం కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను ఆదివారం చేపట్టారు. మండలంలోని కేసానుపల్లి గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. ఎంపీపీ జాను మాట్లాడుతూ.. పేదలకు వైద్యం, పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరం చేసేలా కూటమి నేతలు కుట్ర పన్నారన్నారు. పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ మాట్లాడారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్ సత్తార్, అధికార ప్రతినిధి షేక్ జాకీర్‌హుస్సేన్, సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు, ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు, గ్రామ కన్వీనర్ మోమిన్ నాగుల్‌మీరా, మాజీ సర్పంచ్ వినుకొండ మాణిక్యరావు, మాజీ ఎంపీటీసీలు వినుకొండ పెదజాను, జక్కుల వీరాస్వామి, నాయకులు ఉల్లేరు హనుమంతరావు, చెట్టిపాగు పాపయ్య, మీసాల ఆనందరావు, సంకురాత్రి చిరంజీవి, వినుకొండ చిన్నజాను, చెట్టిపాగు ఏసయ్య, మీసాల చిన్ననర్సయ్య, వినుకొండ బాబు, మోమిన్ నాగుల్‌మీరా, వినుకొండ కోటయ్య, వినుకొండ మోషే, మీసాల మరియదాసు, వినుకొండ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాదుగుల గ్రామంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



కేసానుపల్లిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



పిడుగురాళ్లలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాలు చేస్తున్న ప్రజలు

పేదలకు అందని ద్రాక్షగా వైద్య విద్య

పిడుగురాళ్ల: మెడికల్ కళాశాల, వైద్యశాలను ప్రైవేటీకరణ చేయటం అంటే పేదవాడి కడుపు కొట్టటమేనని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 19, 20,28, 29 వార్డులలో మెడికల్ కళాశాల, వైద్యశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ...పేదవాడు చదువు వలనే వారి కుటుంబాలు బాగుపడతాయని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలను తీసుకొని వస్తే వాటిల్లో కమీషన్ల కోసం కూటమి నేతలు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థికి వైద్య విద్య అందని ద్రాక్షగా మారుస్తున్నారన్నారు. పార్టీ పట్టణ మాజీ కన్వీనర్ చింతా వెంకట రామారావు, గురజాల నియోజకవర్గ మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ జైలాబ్దిన్, పట్టణ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్లా, గొర్ర వాసిరెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ నెలటూరి బాలస్వామి, ఫణితి ప్రసాద్, బత్తుల దాసు, ప్రసన్నరావు, కొమ్మ రత్నరాజు, కొమ్మ మోషే, ప్రదీప్‌కుమార్, అజయ్, సుసంతరావు, విజయ్, మద్దు మాణిక్యరావు, నేలటూరి బాబురావు, రాజరత్న, గ్యార సాగర్, బిట్ర సురేష్, వంశీ, నేలటూరి మరియదాసు, కొట్లే భాస్కరరావు, జంగం కోటయ్య, ఫణితి నాగయ్య, ఫణితి హరీష్, పణితి క్రాంతి, ఎస్‌కే మౌలాలి, చంద్రపాల్, ఉదయగిరి గోవర్ధన్, సోమయ్య, వెంకటేశ్వర్లు, హుస్సేన్,శిల్ప, రాజేష్, శివరాత్రి నారాయణ, డాక్టర్ సైదా, మల్లెల నాగేశ్వరరావు,శివరాత్రి పద్మ, ప్రకాస్, నారాయణస్వామి, హరిబాబు, పతంగి అమర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల 2,3 వార్డుల్లో..

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల 2, 3 వార్డులలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ కొక్కెర శ్రీనివాసరావు, పాశం వెంకటేశ్వరరెడ్డి, చింతరెడ్డి శేషిరెడ్డి, మేకల కుమార్, బత్తుల ఆంజనేయులు, మైలాపల్లి నాగేశ్వరరావు, కొండా శ్రీను, కొక్కెర నరసింహారావు, ఆవుల పెద్ద పుల్లారావు, రాగి కోటేశ్వరరావు, 3 వార్డు కౌన్సిలర్ రొక్కం ఆనంతలక్ష్మీ, ఎల్. అంజిరెడ్డి, పైదిరెడ్డి, కె.పెద్ద కొండలు, ఎస్‌కే ఖాజా, పుణ్యాల చంద్రారెడ్డి, ఎస్‌కే బాషా, హరిప్రసాద్‌రెడ్డి, కరిముల్లా, సంపతి నాగాంజనేయులు, తీయగూర వెంకటరెడ్డి, బొగ్గిరెడ్డి అంకిరెడ్డి తదితరులు ఉన్నారు.

నాయుడు పేటలో...

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలోని నాయుడుపేట ఎస్సీ కాలనీలో చేపట్టిన మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తున్నట్లు ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కోటి సంతకాల సేకరణ చేపట్టారు. నాయకులు పేర్ల ముత్తయ్య, యాంపాటి ప్రతాప్ రెడ్డి, పులి కోటిరెడ్డి, బొంకూరి తిరుపతిరావు, మర్రి జోజి, కురవటి భరత్, దోరెడ్ల సుధాకర్, ఆదూరి సాగర్‌రెడ్డి, గొల్లపల్లి తిరుపతిరావు, గొట్టిముక్కల అంథోని, పూజల శ్రీకాంత్, ఆదేపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో...

మాచర్ల రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపు మేరకు మాచర్ల పట్టణంలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం పార్టీ నేతలు నిర్వహించారు. షేక్ మస్తాన్, పఠాన్ సత్తార్ ఖాన్, కణితి మస్తాన్ వలి, అంగార్ భాష, నాగులమీరా, సత్తార్, జాకీర్, బేకరి నాగూర్, షరీఫ్, రఫీ, షేక్ మహబూబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

పశువేములలో...

విజయపురిసౌత్: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్వహించాలని మాచర్ల మండలం పశువేముల గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు పండ్ల అంజయ్య అన్నారు. ఆదివారం గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్రా చిన రంగయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు పండ్ల నారాయణ, మట్టపల్లి చిన్న నారాయణ, రామకృష్ణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను అడ్డుకుందాం..

మాచవరం: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకొని తీరుతామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మధు ప్రసాద్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటిసంతకాల సేకరణలో భాగంగా మండలంలోని మల్లవోలు, పిల్లుట్ల, సింగరాయపాలెం తండా గ్రామాల్లో ఆదివారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధు ప్రసాద్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన జరిగే అనర్థాలను ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, జెడ్పీటీసీ శివా యాదవ్, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు గుర్రం గురవారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చింతారెడ్డి పుల్లారెడ్డి, మండల యూత్ కన్వీనర్ మండల పార్టీ చిన్న ఆంజనేయులు, సొసైటీ మాజీ చైర్‌పర్సన్ అంబటి కోటయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జానీ, మాజీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, పార్టీ నాయకులు బిట్ర డేవిడ్, గంధం నాగు, శ్యాము, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పిల్లుట్లలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ట్రంప్ బెదిరింపులకు మోదీ లొంగిపోతున్నారు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య

మాచర్ల రూరల్: ట్రంప్ బెదిరింపులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సాగిల పడటంతో దేశ భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారవుతుందని, వ్యవసాయం పూర్తిగా దెబ్బతిని రైతులు కూలీలుగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ఆదివారం ట్రంప్ టారిఫ్‌ల ఉగ్రవాదం - భారతదేశంపై ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు సీఐటీయూ మాచర్ల డివిజన్ నాయకుడు బండ్ల మహేష్ అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ మన దేశ ప్రజలు అమెరికాలో లక్షల మంది స్థిరపడ్డారని, అక్కడ నుంచి మన దేశానికి రూ.లక్షల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ట్రంప్ ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాలు తీసేస్తామని, చదువులకు రానీయమని బెదిరిస్తూ భారత దేశాన్ని తనకు అనుకూలంగా లొంగదీసుకునే కుట్రలకు, బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇది దేశంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. గతంలో అమెరికానే వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ పేరుతో సుమారు 120 దేశాల మధ్య ఒప్పందాలు, నిబంధనలు ఏర్పాటు చేసి, ఎవరు ఉత్పత్తులు ఎక్కడైనా అమ్ముకోవచ్చు, ఎక్కడి వారైనా ఎక్కడైనా ఉద్యోగాలు చేసుకోవచ్చు, పరిశ్రమలు పెట్టుకోవచ్చు అంటూ స్వేచ్ఛా వాణిజ్యానికి బాటలు వేసిందన్నారు. ట్రంప్‌కు మన ప్రభుత్వం తలొగ్గటం వలన రాబోయే పరిస్థితులు ఏంటో ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం వుందన్నారు. సీఐటీయూ నాయకులు అబ్రహం లింకన్, నాగేశ్వరరావు, సురేష్, వెంకటరత్నం, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కృష్ణయ్య

'కోటి సంతకాలు' విజయవంతం కావాలని పూజలు

గురజాల: రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ జరగకుండా చూడాలని, ఆవిధంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం చేయాలని మధురైలోని మధుర మీనాక్షి అమ్మవారిని వేడుకుని, పూజలు జరిపించినట్లు గురజాల పట్టణానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి కర్రా జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఫోన్ ద్వారా 'సాక్షి'కి తెలిపాడు. అతను మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్యంతో పాటు వైద్య విద్య అందుబాటులో ఉండాలనే సంకల్పంతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అవి దాదాపుగా పూర్తికావొచ్చిన పరిస్థితుల్లో వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మనస్సు మారి ప్రైవేటీకరణ జరగకుండా చూడాలని అమ్మవారిని వేడుకునేందుకు తాను ఒక్కడినే మధురైలోని దేవాలయానికి వచ్చి పూజలు చేసినట్లు తెలిపాడు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం కావాలని వేడుకున్నట్లు తెలిపాడు.



మధురైలోని మధుర మీనాక్షి అమ్మవారి దేవాలయం వద్ద కర్రా జగన్‌మోహన్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలు

మాదల(ముప్పాళ్ళ): అదుపు తప్పి ద్విచక్రవాహనంపై నుంచి పడి ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి స్వల్పగాయాలైన ఘటన మండలంలోని మాదల గ్రామం వద్ద ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండకు చెందిన పి.జోసెఫ్ కుటుంబసభ్యులతో ద్విచక్ర వాహనంపై సత్తెనపల్లికి బయలు దేరాడు. మార్గమధ్యంలో మాదల సమీపంలో రోడ్డుపై గుంతను తప్పించబోయి వాహనం అదుపుతప్పి కింద పడిపోయారు. ఘటనలో జోసెఫ్‌తో పాటుగా భార్య, ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆటోలో సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు.

కార్మిక హక్కులు హరిస్తున్న పాలకులు



ముప్పాళ్ళ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాసేలా పనిచేస్తున్నాయని, కార్మిక చట్టాలను తొలగించి వాటి స్థానంలో లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హరి పోతురాజు ధ్వజమెత్తారు. మండలంలోని సీపీఎం కార్యాలయంలో సీఐటీయూ మండల మహాసభ ఆదివారం జరిగింది. హరిపోతురాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న లేబర్‌కోడ్స్‌తో ప్రయోజనాలన్నీ హరించుకుపోతున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఉన్నా ఆ నిధులన్నీ ఇతర సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకంతో రవాణా రంగ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రూ.15 వేలతో ఆటోడ్రైవర్లకు ప్రయోజనం లేదని, ఒక్కొక్క కుటుంబానికి రూ.30 వేలు ఇవ్వాలన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.అమరలింగేశ్వరరావు మాట్లాడారు. సీఐటీయూ మండల నూతన కమిటీ కన్వీనర్‌గా యర్రంశెట్టి సుబ్బారావు, కో కన్వీనర్‌గా చింతపల్లి నాగమల్లేశ్వరరావు, సభ్యులుగా దారా చిన్నారావు, తిరుపతి ఏడుకొండలు, టి.అంకమ్మ, కోటయ్య, ఏసుబాబు, పుల్లారెడ్డిని ఎన్నుకున్నారు.

విద్యార్థిని అదృశ్యం

సత్తెనపల్లి: బి-ఫార్మసీ విద్యార్థిని అదృశ్యంపై సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన విద్యార్థిని గుంటూరులోబి-ఫార్మసీ విద్యనభ్యసిస్తుంది. ఇటీవల తల్లిదండ్రులు ఆమెను ఇంటికి తీసుకు వచ్చారు. ఈ నెల 16న ఇంటిలో చెప్పకుండా ఆమె వెళ్ళి పోయి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె తండ్రి పలుచోట్ల ఆరా తీశారు. ఫలితం లేక పోవడంతో సత్తెనపల్లిరూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఆమె ఆచూకీ తెలిసిన వారు సత్తెనపల్లి రూరల్ సీఐ 9440796231, సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ 08641-232 033 నంబర్లకు తెలియజేయాలని సూచించారు.

దివ్వెల పండుగ సందడి షురూ..!



గురజాల ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు



ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు



పిడుగురాళ్ల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్

నియోజకవర్గంలో దీపావళి పండగ సందడి మొదలైంది. పిడుగురాళ్ల కొండమోడు సెంటర్‌లో ఉన్న హోల్‌సేల్ దీపావళి మందుల షాపుల వద్ద, పట్టణంలోని హైస్కూల్‌లో, గురజాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద జనం రద్దీ కనిపించింది. దీపావళి బాణసంచా కొనుగోలుకు పట్టణం, చుట్టుపక్కల గ్రామాల నుంచి కొనుగోలుదారులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. దీపావళి ప్రమిదలను మహిళలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు.

- పిడుగురాళ్ల, గురజాల రూరల్